# 11th Round of India-China Corps Commander Level Meeting

April 10, 2021

---

## 11వ విడత భారత్-చైనా కోర్ కమాండర్ స్థాయి సమావేశం

ఏప్రిల్ 10, 2021

11వ విడత భారత్-చైనా కోర్ కమాండర్ స్థాయి సమావేశం చూషుల్-మోల్డో సరిహద్దు భేటీ పాయింట్ వద్ద 09 ఏప్రిల్ 2021న జరిగింది. తూర్పు లద్దాఖ్‌లోని లైన్ ఆఫ్ యాక్చువల్ కంట్రోల్ (ఎల్ఏసీ) వెంబడి బలగాల ఉపసంహారణకు సంబంధించి మిగిలి ఉన్న సమస్యల పరిష్కారం కోసం ఇరు పక్షాలు కూలకషంగా అభిప్రాయాలను పంచుకున్నాయి. ప్రస్తుత ఒప్పందాలు మరియు ప్రోటోకాల్స్‌కు అనుగుణంగా మిగిలిన ఉన్న సమస్యలను వేగవంతమైన ధోరణిలో పరిష్కరించుకోవాల్సిన అవసరం ఉందని ఇరు పక్షాలు అంగీకరించాయి. ఈ నేపథ్యంలో ఇతర ప్రాంతాల్లో బలగాల ఉపసంహరణ అనేది ఇరు పక్షాలు తమ దళాలను వెనక్కి తీసుకోవడానికి బాటలు వేసిందని అలాగే శాంతి మరియు ప్రశాంతతలను పూర్తి స్థాయిలో పునరుద్ధరించేందుకు మరియు ద్వైపాక్షిక సంబంధాల్లో పురోగతిని ఆరంభించేందుకు దోహదం చేసిందని పేర్కొన్నారు. తమ నాయకుల మధ్య కుదిరిన ఏకాభిప్రాయం నుంచి మార్గదర్శకత్వం తీసుకోవడం, తమ కమ్యూనికేషన్ ఇంకా చర్చలను కొనసాగించడం అలాగే మిగతా సమస్యలకు సాధ్యమైనంత త్వరగా పరస్పరం ఆమోదయోగ్యమైన పరిష్కారాన్ని కనుగొనే దిశగా కృషి చేయడం చాలా ముఖ్యమని ఇరు పక్షాలు అంగీకరించాయి. క్షేత్ర స్థాయిలో ఉమ్మడిగా స్థిరత్వాన్ని కొనసాగించేందుకు, కొత్తగా ఎలాంటి సంఘటనలు చోటుచేసుకోకుండా నివారించేందుకు అలాగే సరిహద్దు ప్రాంతాల్లో ఉమ్మడిగా శాంతిని కొనసాగించేందుకు కూడా వారు సమ్మతించారు.

**న్యూఢిల్లీ**
**ఏప్రిల్ 10, 2021**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA's website and may be referred to as the official press release.